RNI-TELTEL/2017/72695

15 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :222

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

# పొన్నాలకు బీఆర్ఎస్‌లో సముచితమైన స్థానం కల్పిస్తాం

- కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన పొన్నాల
- పొన్నాల ఇంటికి వెళ్లిన కేటీఆర్
- భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్
- బీఆర్ఎస్ లో చేరేందుకు పొన్నాల సానుకూలంగా స్పందించారని వెల్లడి
- నేడు పొన్నాల సీఎం కేసీఆర్ ను కలుస్తారని వివరణ

హైదరాబాద్(శుభ తెలంగాణ): కాంగ్రెస్ కు రాజీనామా చేసిన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యను బీఆర్ఎస్ లోకి ఆహ్వానించామని మంత్రి కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ లోని పొన్నాల ఇంటికి వెళ్లిన కేటీఆర్.. ఆయనతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. సీఎం కేసీఆర్ సూచన మేరకే పొన్నాల ఇంటికి వచ్చానని తెలిపారు. పొన్నాలను బీఆర్ఎస్ లోకి ఆహ్వానించామని, ఆయన కూడా పార్టీలో చేరేందుకు సానుకూలంగా స్పందించినట్లుగా తెలిపారు. 2023 అక్టోబర్ 15 న ప్రగతి భవన్ లో సీఎం కేసీఆర్ తో పొన్నాల భేటీ అవుతారని అన్నారు. భేటీ అనంతరం పొన్నాల తుది నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. అక్టోబర్ 16వ తేదీన జనగామ బహిరంగ సభలో కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరాలని పొన్నాలను కోరినట్లుగా కేటీఆర్ తెలిపారు. పొన్నాలకు పార్టీలో గౌరవించి సముచిత స్థానం కల్పిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. జనగామ బీఆర్ఎస్ టికెట్ పొన్నాలకు



ఇస్తారా అన్న ప్రశ్నకు.. దీనిపై సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. కాగా 2023 అక్టోబర్ 13 న కాంగ్రెస్ పార్టీకి పొన్నాల రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తన రాజీనామా లేఖలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ లో బీసీలకు న్యాయం జరగడం లేదని ఆరోపించారు. ఆవేదనతోనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుగా వెల్లడించారు. బజారులో టికెట్లు అమ్ముకున్నట్లు అమ్ముతున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేస్తూ పార్టీని వీడారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా, మాజీ మంత్రిగా పనిచేసిన అనుభవం పొన్నాలకు ఉంది. తెలంగాణలో మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరగనున్నా యి. ఈ క్రమంలో పొన్నాల పార్టీని వీడడం చర్చనీయాంశంగా మారింది.



## జాక్వెలిన్ కోసం సుఖేష్ చంద్రశేఖర్ ఉపవాసం ... తొమ్మిదో రోజు పూజ

హైదరాబాద్(శుభ తెలంగాణ): మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం ఢిల్లీలోని తీహార్ జైలులో ఉన్న సుఖేష్ చంద్రశేఖర్ తన ప్రియురాలు, నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు లేఖ రాశారు. ఈ భూమిపై ఉన్న అత్యంత అందమైన మహిళగా ఆమెను సుఖేష్ అభివర్ణించారు. 2023 అక్టోబర్ 15 ఆదివారం నుండి ప్రారంభమయ్యే నవరాత్రులలో తొమ్మిది రోజుల పాటు ఉపవాసం ఉండబోతున్నట్లు చెప్పాడు. తొమ్మిదవ రోజున జైలులో ప్రత్యేక పూజలు చేయనున్నట్లుగా తెలిపాడు. దుర్గాదేవి ప్రతిదీ చక్కదిద్దబోతోందని. మనము త్వరలోనే

వివరాలు 2లో..

## అది మీకు మాత్రమే సాధ్యం

### టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత కౌంటర్



- ప్రవళిక ఆత్మహత్య విచారకరమని, ఎవరికీ ఇలాంటి పరిస్థితి రాకూడదని కవిత ఆవేదన
- బతుకమ్మ పండుగను జరుపుకోవడంతో పాటు బాధను కూడా పంచుకుంటామని కౌంటర్
- ఆడబిడ్డ ఆత్మహత్యపై రాజకీయం చేయడమే మీ విధానమా? అని ప్రశ్న

హైదరాబాద్(శుభ తెలంగాణ): గ్రూప్-2 అభ్యర్థిని ప్రవళిక ఆత్మహత్యపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. ఈ ఆత్మహ త్య విచారకరమ న్నారు. ఏ తల్లిదండ్రులకు ఇలాంటి పరిస్థితి రావొద్దన్నారు. ప్రవళిక ఆత్మహత్యపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన ట్వీట్ పైనా కవిత స్పందించారు. తాము బతుకమ్మ పండుగను జరుపుకోవడంతో పాటు బాధను కూడా పంచుకుంటామన్నారు. తెలంగాణ సంప్రదాయ పండుగను కించపర చడం కాంగ్రెస్‌కు మాత్రమే సాధ్యమని విమర్శించారు. ఆడబిడ్డ ఆత్మహ త్యపై రాజకీయం చేయడమే మీ విధానామా? అని ప్రశ్నించారు. అసలు నోటిఫికేషన్లకు మోకాలడ్డుతూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్నదే కాంగ్రెస్ అన్నారు.

వివరాలు 2లో..



### చంద్రబాబును చూడగానే బాధ కలిగింది...

## మాట్లాడలేకపోతున్నారు

- భువనేశ్వరి, లోకేశ్‌తో పాటు టీటీడీపీ అధ్యక్షుడు కాసాని ములాఖత్
- చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్న కాసాని
- తెలంగాణలో టీడీపీ పోటీకి సంబంధించి సూచనలు తీసుకున్న కాసాని

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ అయ్యాకే కాంగ్రెస్ పడిపోయింది

హైదరాబాద్(శుభ తెలంగాణ): టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. జనగామ జిల్లా టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అట్టర్ ప్లాప్ అవుతుందని అన్నారు. పైసలకు అమ్ముడు పోయే వ్యక్తి రేవంత్ రెడ్డి అని మొదటి నుండి ఆయన గుణం అదేనని తెలిపారు. డబ్బులకు టికెట్లు అమ్ముకునే



వివరాలు 2లో..

## 58 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ ఫస్ట్ లిస్ట్




హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా సిద్ధమైంది. అక్టోబర్ 15వ తేదీన కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా విడుదల కానుంది. 54 స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించనుంది. తెలంగాణతో పాటు..మిగతా రాష్ట్రాల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసే అభ్యర్థులను కూడా ప్రకటించున్నట్లు తెలుస్తోంది. అక్టోబర్ 15వ తేదీన 54 స్థానాలకు తొలి జాబితా ప్రకటించనున్న కాంగ్రెస్..మరో రెండు రోజుల్లో మిగతా స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయనుంది. ప్రస్తుతం

వివరాలు 2లో..



## సీఎం జగన్‌తో కేసీఆర్ కుమ్మక్కు..

### బండి సంజయ్ తీవ్ర విమర్శలు

హైదరాబాద్(శుభ తెలంగాణ): కృష్ణ నది నీటి పంపకాల వివాదంలో కేంద్ర ప్రభుత్వం ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడంతో తన బండారం బయటపడుతుందని సీఎం కేసీఆర్ భయపడుతున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఆరోపించారు. ఏపీ సీఎం జగన్‌తో కుమ్మక్కై దక్షిణ తెలంగాణ రైతాంగాన్ని మోసం చేసిన చరిత్ర కేసీఆర్‌దని విమర్శించారు. శనివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన రైతు సదస్సులో బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన బండి.. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే అని.. ఎన్నికల కోసమే బీఆర్ఎస్ నేతలు

వివరాలు 2లో..

## హమాస్ ముందు ఆల్‌ఖైదా చిన్నబోయింది

- గాజాలో మానవీయ సంక్షోభానికి తొలి ప్రాధాన్యత అన్న బైడెన్
- అమాయకులు యుద్ధ పర్యవసనాలు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్య
- ఇజ్రాయెల్‌కు అన్ని విధాలా సాయం ఉంటుందని పునరుద్ఘాటన




హైదరాబాద్(శుభ తెలంగాణ): ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య భీకర యుద్ధం కారణం గా వేలాది మంది ప్రాణాలు కోల్పోతుండగా, లక్షలాది మంది నిరాశ్రయులుగా మారుతున్న పరిస్థితులపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి స్పందించారు. ఇజ్రాయెల్‌కు అమెరికా మద్ధతు ఉంటుందని చెబుతూనే.. గాజాలో మానవీయ సంక్షోభాన్ని గుర్తించాల్సిన ఆవశ్యకత ఉందని

వివరాలు 2లో..

## హమాస్ ఉగ్రదాడికి ఇజ్రాయెల్ ప్రతీకారం

### గాజాలో 1,324 భవనాలు నేలమట్టం, 2200 మంది మృతి

- ఇజ్రాయెల్ వైమానిక దాడిలో గాజా అతలాకుతలం!
- 1300కు పైగా భవనాలు నేలమట్టమైనట్లు తెలిపిన ఐరాస మానవతా సంస్థ
- ఉత్తర గాజాలోని పాలస్తీనియన్లను తక్షణమే ఆ ప్రాంతాన్ని వీడి వెళ్లాలని ఇజ్రాయెల్ సైన్యం ఆదేశాలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): తమపై హమాస్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇజ్రాయెల్ దీటుగా స్పందించింది. ఇజ్రాయెల్ దాడులతో గాజా దాదాపు నేలమట్టమైంది. వారం రోజులు గా ఇజ్రాయెల్ సైన్యం జరుపుతున్న వైమానిక దాడుల కారణంగా గాజాలో దాదాపు 1,300కి పైగా భవనాలు నేలమట్టమైనట్లు ఐక్యరాజ్యసమితి మానవతా సంస్థ ఓసీహెచ్‌ఏ తెలిపింది. గాజా ప్రజా పనుల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం నగరంలో 1,324 భవనాలు నేలమట్టమయ్యాయని పేర్కొంది. 5,540 హౌసింగ్ యూనిట్లు

వివరాలు 2లో..

# హమాస్ ముందు ఆల్‌ఖైదా చిన్నబోయింది

- మొదటి పేజి తరువాయి

పునరుద్ఘాటించారు. మానవీయ సంక్షోభమే తమ తొలి ప్రాధాన్యమన్నారు. పాలస్తీనియన్లలో అత్యధికులకు హమాస్‌తో ఎలాంటి సంబంధం లేకపోయినప్పటికీ భయంకరమైన దాడులను చవిచూస్తున్నారని గుర్తించామని బైడెన్ అన్నారు. గాజాలో పరిస్థితులపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అమాయకులు యుద్ధ పరిణామాలను ఎదుర్కోవాల్సి రావడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఫిలడెల్ఫియాలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు.

**ఆల్‌ఖైదా చిన్నబోయింది...**

ఇజ్రాయెల్‌కు అన్ని విధాలా సహాయసహకారాలు ఉంటాయని అమెరికా వైఖరిని బైడెన్ మరోసారి స్పష్టం చేశారు. ఇజ్రాయెల్లో హమాస్ జరిపిన భయంకరమైన దాడులను నిజమైన రాక్షసరూప దాడులుగా ఆయన అభివర్ణించారు. హమాస్ ముందు 'ఆల్‌ఖైదా' చిన్నబోయిందని వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్, ఈజిప్ట్, జోర్డాన్‌తోపాటు ఇతర అరబ్ దేశాల ప్రభుత్వాలు, ఐక్యరాజ్యసమితితో నేరుగా సంప్రదింపులు జరిపేందుకు తమ బృందాలు కృషి చేస్తున్నాయని వెల్లడించారు. హమాస్ ఉగ్రమూకల చెరలో బంధీలుగా ఉన్న అమెరికన్ల కుటుంబ సభ్యులతో తాను మాట్లాడినట్టు బైడెన్ వివరించారు. తమ ప్రియమైనవారి కోసం వారి కుటుంబ సభ్యులు ఎంతగానో ఆందోళన చెందుతున్నారని వివరించారు. అమెరికన్లను సురక్షితంగా ఇంటికి చేర్చేందుకు నిరంతరాయంగా ప్రయత్నాలు చేస్తున్నట్టు వివరించానని వెల్లడించారు. ఇజ్రాయెల్‌తోపాటు ఈ ప్రాంతంలో భాగస్వామ్య దేశాలతో ఈ మేరకు చర్చలు జరుపుతున్నట్టు వివరించారు.

కాగా.. ఇజ్రాయెల్ దాడులు జరుపుతున్న పాలస్తీనా ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున సురక్షిత ప్రాంతాలకు తరలివెళు_న్నారు. చరిత్రలో చూడని భయానక దాడులు ఉంటాయని, ఆ ప్రాంతాలను ముందే ఖాళీ చేసి వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ హెచ్చరించిన నేపథ్యం లో గాజాలోని పాలస్తీనియన్లు శనివారం పెద్ద సంఖ్యలో సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. కాగా వారం రోజులపాటు కొనసాగిన బాంబు దాడులు కేవలం ఆరంభం మాత్ర మేనని, చరిత్రలో చూడని దాడులు ఉండబోతున్నాయని ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహూ తీవ్రంగా హెచ్చరించిన విషయం విధితమే. హమాస్ జరిపిన దాడుల్లో కోల్పోయిన 1300 మంది ప్రాణాలకు ప్రతీకారంగా తరాలపాటు గుర్తుండిపోయే దాడులు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. అమాయక పాలస్తీనియన్లు 24 గంటల్లో సురక్షిత ప్రాంతానికి వెళ్లాలని హెచ్చరించిన నేపథ్యం లో పిల్లాపాపలతో గాజా నుంచి ప్రజలు తరలివెళ్తున్నారు.

# అది మీకు మాత్రమే సాధ్యం

- మొదటి పేజి తరువాయి

ఉద్యోగ నోటిఫికేషన్లను అడ్డుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నాలు చేసిన మాట వాస్తవం కాదా? అన్నారు. కాంగ్రెస్ కుట్రల్ని ఛేధించి లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించింది కేసీఆర్ అని అన్నారు. గ్రూప్-2ను వాయిదా వేయాలని శ్రీధర్ బాబు అసెంబ్లీలో డిమాండ్ చేశారని, రేవంత్ రెడ్డి కూడా వాయిదా వేయాలని ట్వీట్ చేశారన్నారు.

శవాలమీద పేలాలు ఏరుకోవడం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. హత్య చేసిన వాళ్లే ఓదార్చుతున్నట్లుగా కాంగ్రెస్ వ్యవహారం ఉందన్నారు.

ఆత్మహత్యపై రేవంత్ రెడ్డి ఆవేదన బూటకమని, కాంగ్రెస్ ఆందోళన నాటకమన్నారు. కాగా, అంతకుముందు రేవంత్ రెడ్డి... బతుకమ్మ సంబరాల గురించి రంగురంగుల వీడియోలు పెట్టే కవితకు ప్రవళిక ఆత్మఘోష కనిపించడం లేదా? మీ దృష్టిలో ఆడబిడ్డ హక్కులు రాజకీయ అంగడి సరుకేనా? అని ప్రశ్నించారు. దీనిపై కవిత పైవిధంగా స్పందించారు.

# రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ అయ్యాకే కాంగ్రెస్ పడిపోయింది

- మొదటి పేజి తరువాయి

వ్యక్తి రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. అలాంటిది కేటీఆర్ బాత్ రూం లు కడిగేదని అంటావా అని మండిపడ్డారు. గోడల మీద రాతలు రాసుకొనే బ్రతుకు నీది అని రేవంత్ రెడ్డిని విమర్శించారు. సంవత్సరానికి ఒక పార్టీ మారే వ్యక్తివి నీవు అని మంత్రి ఎర్రబెల్లి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొండంగల్ లో చిత్తుచిత్తుగా ఓడిస్తే, మల్కాజ్గిరి నుండి పోటీ చేశావని%ొా% దమ్ముంటే రంగారెడ్డి నుండి పోటీ చేయమని అన్నారు. నువ్వు రెండు సార్లు, పొన్నాల రెండు సార్లు ఓడిపోయారు.. కానీ పొన్నాలకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డిని నియమించినప్పటి నుండి ఘోరంగా పడిపోతుందని ఆరోపించారు.

ఈ నెల 15న బీఆర్ఎస్ పార్టీ మ్యానిపెస్టో విడుదల అవుతుందని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. ఆ తర్వాత కాంగ్రెస్ మొత్తం పడిపోతుందని విమర్శించారు. సీనియర్ నాయకులు పొన్నాలను పార్టీ నుండి దూరం కొట్టడమే కాక నీచమైన మాటలు మాట్లాడుతున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టకాలంలో కూడా 10 ఏండ్లు పార్టీని పట్టుకొని ఉన్న వ్యక్తి పొన్నాల అని అన్నారు. అలాంటి వ్యక్తిని తిట్టడం బాధాకరమని%ొా% నువ్వు మధ్యలో వచ్చావ్, దందాలు చేసే బ్రోకర్ వి అని విమర్శలు గుప్పించారు.

# క్రీడలతో స్నేహ భావం పెరుగుతుంది

గెలుపు ఓటముల ను సమానంగా తీసుకోవాలి
క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం
వనపర్తి లక్ష్మీనారాయణ
వనపర్తి సేవా దళం ట్రస్ట్ చైర్మన్

**నడిగూడెం,** : నడిగూడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మనవహక్కుల పరిరక్షణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన వనపర్తి సేవా దళం ట్రస్ట్ చైర్మన్ వనపర్తి లక్ష్మీనారాయణ

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొందుతుందని, క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు. అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని గుర్తుచేశారు. అనంతరం ఆయన వనపర్తి సేవాదళం ట్రస్ట్ ద్వారా క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కొద్దిసేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మండల జడ్పిటిసి బాణాల కవిత నాగరాజు , సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, శీలం గోపి, గుండు విజయ రామారావు , మానవహక్కుల రక్షణ సమితి స్టేట్ ప్రెసిడెంట్ పందిటి క్రాంతి కుమార్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేకూరి శివ , బీసీ సంఘం కోదాడ డివిజన్ ప్రెసిడెంట్ కాసాని శివ , వేపురి సుధీర్, పెరెల్లి కోటి, గుండు విజయ రామారావు , కాసాని వెంకన్న , వంశీ , శ్యామ్ పాల్గొన్నారు.



# అధికారంలోకి వస్తే రైతు పండించే ప్రతి పంటకు భీమా కల్పిస్తాం

**హైదరాబాద్** : మోడీ సర్కార్ రాకముందు దేశ వ్యాప్తంగా విద్యుత్ కొరత ఉండేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు వ్యవసాయ రంగానికి దేశంలో ఎక్కడ విద్యుత్ కోతలు లేవని తెలిపారు. రామగుండం %చీూజ%కి మోడీనే శంఖుస్థాపన చేశారు, ప్రారంభం చేశారని కేంద్రమంత్రి అన్నారు. ఎరువుల సమస్యను తీర్చింది మోడీనేనని.. కొరత, కోతలు లేని నూతన భారతావనిని మోడీ ఆవిష్కరించారని పేర్కొన్నారు. 10 ఎకరాలు ఉన్న రైతుకు ఎరువుల మీద 2 లక్షల సబ్సిడీ కేంద్రం ఇస్తుందని తెలిపారు. ఎరువుల పరిశ్రమ, %చీూజ% ప్రాజెక్ట్ ప్రారంభానికి మోడీ వస్తే కేసీఆర్ ఫాంహౌస్, ప్రగతి భవన్ లో పడుకున్నాడని విమర్శించారు. కొడుకు సీఎం, అయన జాతీయ నేత కావాలని శ్రద్ధ తప్ప కేసీఆర్ కి తెలంగాణ ప్రజల పై లేదని కిషన్ రెడ్డి అన్నారు. ఓట్ల పైన ధ్యాస తప్ప తెలంగాణ అభివృద్ధి పై ఆయనకు చితశుద్ధి లేదని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఫిజిబిలిటీ కాదు%ొా% దాన్ని మెంటైన్ చేయలేమని అంటున్నారని తెలిపారు. ఇంజనీర్లను పక్కన పెట్టి ఫాంహౌస్ ఇంజనీర్ గా మారి తెలంగాణ ప్రాజెక్ట్ లను కేసీఆర్ ముంచుతున్నాడని దుయ్యబట్టారు. కృష్ణా ట్రిబ్యునల్ ఆలస్యానికి కారణం కేసీఆరేనని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలి అంటే నదుల అనుసంధానం జరగాలని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలుగా మారాయని విమర్శించారు. రాష్ట్రంలో మార్పు రావాల్సి ఉందని కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆకాంక్షలకు విరుద్ధంగా కేసీఆర్ పాలన చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్నారని.. రాజకీయ వ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కు అప్పు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వమేనని కిషన్ రెడ్డి తెలిపారు. 7 లక్షల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేసిందని.. కేంద్రం చిత్తశుద్ధితో సహకారం చేస్తుంటే వీళ్ళు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. ఇదిలా ఉంటే.. బీజేపీ అధికారంలోకి వస్తే రైతు పండించే ప్రతి పంటకు భీమా కల్పిస్తామని హామీ ఇచ్చారు. జనవరి ఒకటి నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమలు చేస్తాయని తెలిపారు. రైతు రాజ్యాన్ని తెలంగాణలో తీసుకొస్తాం%ొా% కేసీఆర్ లాగా ఎకరానికి కోటి రూపాయలు వస్తున్నాయని మభ్య పెట్టమన్నారు.



## హమాస్ ఉగ్రదాడికి ఇజ్రాయెల్ ప్రతీకారం
## గాజాలో 1,324 భవనాలు నేలమట్టం, 2200 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

నామరూపాల్లేకుండా పోయాయని, మరో 3,743 నివాసాలు ఉపయోగపడని విధంగా దెబ్బతిన్నట్లు తెలిపింది. మరో 55వేల నివాసాలు పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలిపింది. ఇజ్రాయెల్ ప్రతిదాడి నేపథ్యంలో గాజాలో 2,200 మందికి పైగా పాలస్తీనియన్లు మృతి చెందినట్లు స్థానిక ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఇందులో 724 మంది చిన్నారులు ఉన్నారని పేర్కొంది. 8,771 మంది గాయపడినట్లు తెలిపింది. ఉత్తర గాజాలోని పాలస్తీనియన్లు తక్షణమే ఆ ప్రాంతాన్ని వీడి వెళ్లాలని ఇజ్రాయెల్ హెచ్చరికలు జారీ చేయడంతో వారు ప్రాణభయంతో వెళ్లిపోతున్నారు.

## చంద్రబాబును చూడగానే బాధ కలిగింది...
## మాట్లాడలేకపోతున్నారు

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అరెస్టై రాజమండ్రి కేంద్రకారాగారంలో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబును ఆయన కుటుంబ సభ్యులు ఇవాళ మధ్యాహ్నం కలిశారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి, తనయుడు లోకేశ్‌తో పాటు తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ టీడీపీ అధినేతతో ములాఖత్ అయ్యారు. సాయంత్రం నాలుగు గంటలకు వారి ములాఖత్ ముగిసింది. ములాఖత్ అనంతరం కాసాని జ్ఞానేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ... చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. ఆయన మాట్లాడలేకపోతున్నట్లు చెప్పారు. జైల్లో ఆయన పరిస్థితి చూడగానే బాధ కలిగిందన్నారు.కాగా, తెలంగాణలో టీడీపీ పోటీకి సంబంధించి అధినేత నుంచి కాసాని పలు సూచనలు తీసుకున్నట్టు తెలుస్తోంది.

## జాక్వెలిన్ కోసం సుఖేష్ చంద్రశేఖర్ ఉపవాసం ... తొమ్మిదో రోజు పూజ

- మొదటి పేజి తరువాయి

మళ్లీ కలుస్తామని.. ఏదీ ఏమి జరిగినా మనము ఎల్లప్పుడూ కలిసి ఉంటామంటూ సుఖేష్ తన లేఖలో పేర్కొన్నాడు. నువ్వే నా లైఫ్ లైన్ అంటూ జాక్వెలిన్ కు లేఖ రాశాడు సుఖేష్. ఓ కేసులో బెయిల్ ఇప్పిస్తానంటూ ఫోరిటస్ హెల్త్‌కేర్ ప్రమోటర్ శివిందర్ మోహన్ సింగ్ భార్య అదితీ సింగ్ నుంచి రూ.200 కోట్లు వసూలు చేశాడు సుఖేష్ . ప్రస్తుతం ఇదే కేసులో ఆయన తీహార్ జైలులో ఉన్నాడు. తన మోసాలకు బాలీవుడ్ నటీమణులను పావులుగా వాడుకోవడం సుఖేష్‌కు వెన్నతో పెట్టిన విద్య. హీరోయిన్లు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, నోరా ఫతేహీకి ఖరీదైన బహుమతులు, కార్లు ఇచ్చిన లోబర్చుకున్నట్లు సుఖేపై ఆరోపణలున్నాయి.

## సీఎం జగన్‌తో కేసీఆర్ కుమ్మక్కు..

- మొదటి పేజి తరువాయి

విచ్చలవిడిగా గంజాయి డ్రగ్స్ అందిస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో వేయాలని త్రి ప్లస్ త్రి సిక్స్.. బీఆర్ఎస్ ఇంటికి పోవడం ఫిక్స్ అన్నారు. ప్రవళిక ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబానికి మనోధైర్యం నింపకుండా లవ్ ఫెయిల్యూర్ అని చెబుతున్నారని ఇదేం బతుకు కేసీఆర్ అంటూ ఘాటుగా రియాక్ట్ అయ్యారు. నిరుద్యోగులకు బీజేపీ అండగా ఉంటుందన్నారు.

## 58 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ ఫస్ట్ లిస్ట్

- మొదటి పేజి తరువాయి

సీపీఎం, సీపీఐతో పొత్తులపై చర్చలు తుది దశలో ఉన్నాయి. ఈ పొత్తులపై అక్టోబర్ 15వ తేదీ కల్లా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. గెలుపు అవకాశాలు, పార్టీకి విధేయులుగా ఉన్న వారినే అభ్యర్థులుగా ఎంపిక చేశామని కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ అధ్యక్షుడు మురళీధరన్ తెలిపారు. అన్ని సామాజిక వర్గాలకు సీట్ల కేటాయింపు ఉంటుందని చెప్పారు. 119 స్థానాల్లో మెజారిటీ పార్టీ నేతలకు సీట్లను కేటాయిస్తామన్నారు. పార్టీ నుంచి నేతలు బయటకు వెళ్లడం అనేది కాంగ్రెస్ అంతర్గత వ్యవహారమని స్పష్టం చేశారు.

## దసరా సెలవుల్లో చూసొద్దామా : తెలంగాణ ఐలాండ్స్.. హైదరాబాద్ నుంచి 60 కిలోమీటర్లే




**హైదరాబాద్** : రిలాక్సేషన్ తో పాటు కొత్త ప్లేస్ కు వెళ్లిన అనుభూతి ఉండాలనుకుంటారు ట్రావెలర్స్. అలాంటివాళ్లకి వైల్డ్ లైఫ్ శాంక్చురీలు థ్రిల్లింగ్ ఎక్స్పీరియెన్స్ ఇస్తాయి. అక్కడికి వెళ్తే గుంపులు గుంపులుగా తిరుగుతున్న రంగురంగుల పక్షుల్ని చూస్తూ, వాటి కిలకిలరావాల్ని వింటూ మస్త్ ఎంజాయ్ చేయొచ్చు. అలా వెళ్లేందుకు హైదరాబాద్ కి దగ్గర్లో ఉన్న మంజీర వైల్డ్ లైఫ్ శాంక్చురీ బాగుంటుంది. ఇక్కడి పచ్చని చెట్లు, మధ్యలో అక్కడక్కడా ఉన్న ఐలాండ్స్ టూరిస్టులకి కొత్త అనుభూతిని ఇస్తాయి. ఈ శాంక్చురీ సంగారెడ్డి జిల్లాలోని కాలబూర్లో ఉంది. మంజీర, సింగూరు బ్యారేజీల మధ్యలో దాదాపు 500 ఎకరాల్లో విస్తరించి ఉంది ఈ వైల్డ్ లైఫ్ శాంక్చురీ. ఈ శాంక్చురీని మొదట్లో అంతరించిపోయే దశలో ఉన్న 'మగ్గర్ మొసళ్ల'ని కాపాడేందుకు ఏర్పాటుచేశారు. ఇతర ప్రాంతాల నుంచి వింటర్ సీజన్లో రకరకాల పక్షులు ఇక్కడికి వలస వచ్చేవి. వాటిని చూసేందుకు జనం ఎక్కువగా వచ్చేవాళ్లు. దాంతో దీన్ని వైల్డ్ లైఫ్ శాంక్చురీగా డెవలప్ చేశారు. ఇందులో ' దాదాపు 70 రకాల పక్షులు ఉన్నాయి. బోటు షికారు చేస్తూ పక్షుల్ని చాలా దగ్గరగా చూడొచ్చు. మంజీర రిజర్వాయర్లో తొమ్మిది చిన్న చిన్న ఐలాండ్స్ ఉంటాయి. ఈ ఐలాండ్స్ మీద మొసళ్లు గుడ్లు పెట్టి, పొదిగి పిల్లలు చేస్తాయి. ఈ శాంక్చురీలో మొసళ్లు, పెద్ద సైజు తాబేళ్లు, మంచి నీటి తాబేళ్లు, తెల్లని అంచు ఈకలున్న బాతులు, ఆరెంజ్ రంగులో ఉండే రడ్డీ షెల్టిక్స్ స్పెషల్ అట్రాక్షన్. అంతరించిపోయే దశలో ఉన్న పెయింటెడ్ స్టార్క్, ఓరియెంటల్ వైట్ ఇబిస్ వంటి వలస పక్షులు కూడా కనిపిస్తాయి. ఇక్కడ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ సెంటర్ ఉంది. ఇందులో మ్యూజియం, లైబ్రరీతో పాటు ఆడిటోరియం కూడా ఉంది. ఇందులో పక్షులు, జంతువులకి సంబంధించిన వీడియోలు ప్లే చేస్తారు. నవంబర్, మార్చి నెలల మధ్యలో మంజీర వైల్డ్ లైఫ్ శాంక్చురీకి వెళ్తే రకరకాల పక్షుల్ని చూడొచ్చు. ఇక్కడ నీళ్లలో సగం వరకు మునిగిన రకరకాల మొక్కలు పెరుగుతాయి.పురాతన త్రికూటాలయం కాలబ్ గూర్ ని కులబూర్ అని కూడా అంటారు. ఈ ఊళ్లో మంజీర నది ఒడ్డున కాశీ విశ్వేశ్వర దేవాలయం ఉంటుంది. ఇది ఒక పురాతన శివాలయం. ఇది త్రికూటాలయం కూడా. దీన్ని 14వ శతాబ్దంలో కాకతీయ రాజులు కట్టించారు. ఈ గుడి నిర్మాణశైలి హనుమకొండలోని వేయిస్తంభాల గుడిని పోలి ఉంటుంది. ఈ దేవాలయంలో అనంత పద్మనాభస్వామి, వేణుగోపాల స్వామి విగ్రహాల్ని చూడొచ్చు. ఇక్కడి గర్భగుడిలో ఒకచోట నాణాన్ని పడేస్తే, ఆ నాణెం నీళ్లలో పడినట్టు శబ్దం వస్తుందని స్థానికులు చెబుతున్నారు. ఈ ఊళ్లో కాకతీయుల కాలానికి చెందిన అతిపురాతనమైన సంగమేశ్వర టెంపుల్ కూడా ఉంది.

**ఇలా వెళ్లాలి**

సంగారెడ్డి నుంచి 5 కి.మీ దూరంలో ఉంటుంది. మంజీర వైల్డ్ లైఫ్ శాంక్చురీ. హైదరాబాద్ నుంచి అయితే 64 కి.మీ జర్నీ.

# ఇబ్రహీంపట్నం గడ్డ..మంచిరెడ్డి అడ్డా..

పట్నం ను అభివృద్ధి చేసిన ఘనత మంచిరెడ్డి దే



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :** మంచాల మండలంలోని పలు గ్రామాలలో ఆరుట్ల, లోయపల్లి, ఆంబోతు తండా, బోడకొండ, ఆగపల్లి, నోముల, తాళ్లపల్లి గూడా, బండలేమురు, చిత్తాపూర్, తిప్పాయిగూడ, కాగజ్ ఘట్,జపాల గ్రామాలలో ఎన్నికల సన్నాక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి విచ్చేసిన బిఅర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్,ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య,ఎంపీపీ నర్మదా లచ్చిరాం ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 15 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పనులు వెలసిన పరిశ్రమలు అమోఘం..ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో కీలక పాత్ర. నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మంచి రెడ్డి నీ మరోసారి గెలిపించాలి. ఇబ్రాహీం పట్నం నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందాలంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మంచి రెడ్డి కిషన్ రెడ్డి ని అత్యధిక మెజార్టీ గెలిపించి నియోజక అభివృద్ధి లో ప్రజలు బాగ స్వాములు కావాలని గత 15 సంవత్సరాల కాలంలో నియోజక వర్గంలో నీ 4 మండలాల్లో అన్ని గ్రామాలు తిరిగి సమస్యలు గుర్తించి అనేక సమస్యలు పరిష్కారం చేయడం జరిగింది. కోట్ల రూపాయల నిధులు తెచ్చి గ్రామాల్లో సి సి రోడ్ల ఏర్పాటు,అండర్ డ్రైనేజీ పనులు,గ్రామానికి మరొక గ్రామానికి మధ్య ఉన్న లింకు రోడ్లను బి.టి రోడ్లు గా మార్చడం జరిగింది. నూతన గ్రామ పంచాయితీ భవనంలు, పొదుపు సంఘం మహిళ బిల్డింగ్ లు నిర్మాణం, కొంగరకలాన్ లో కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు.ముఖ్యంగా ఫార్మా సిటీ ,ఫ్యాక్స్ కంపెనీ లాంటి మొదలగు కంపెనీలు తేవడం అంతే గాక ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అంద జేయడం లో కీలక పాత్ర పోషించడం జరిగింది. మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఫౌండేషన్ ద్వార యువతి , యువకులకు శిక్షణను ఇప్పించి పోలీస్ ,పంచాయితీ కార్యదర్శి లు లాంటి ప్రభుత్వ ఉద్యోగాలు యువత సాధించడం లో క్రియాశీలక పాత్ర. 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలప్పుడే వచ్చి ప్రజలకు నెర వెర్చలేనీ హామీలు ఇచ్చి నియోజక వర్గ ప్రజలను మోసం చేయడం కోసం మాయ మాటలు చెబుతూ ప్రజలను ముంచటానికి వస్తున్న వారిని నమ్మొద్దని అన్నారు. రానున్న రోజుల్లో ఇబ్రాహీం పట్నం నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందాలంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంచి రెడ్డి కిషన్ రెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుసు పుల్లారెడ్డి, బహుదూర్ నాయక్, జ్ఞానేశ్వర్, దండేడ్కర్ రవి, నర్సింగ్ వెంకటేష్ గౌడ్, రఘుపతి, శేఖర్ బద్రీనాథ్ గుప్తా, రామ్ రెడ్డి, జానీ పాషా, నారి యాదయ్య,బిక్షపతి, చిందం జంగయ్య, గంట విజయ్, సర్పంచులు బొడ్డు నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, బాల్ రాజ్, జంగయ్య యాదవ్, రఘునాయక్, అలివేలు బిచ్చు నాయక్, పెంట్యా నాయక్, అండలు వెంకటేష్, సుకన్య శేఖర్ రెడ్డి, ప్రవీణ్ నాయక్, శ్రీనివాస్ నాయక్ శేఖర్ గౌడ్, శ్రీశైలం, వీరేశం, దర్శన్, యాట జంగయ్య, శీను, శ్రీరాములు, కరుణాకర్ రెడ్డి, రాజేష్, లింగం, పెద్దలు చిరంజీవి, సుధాకర్, రాము, జంగయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

- హాజరైన ఎమ్మెల్యే సతీమణి పైళ్ల వనిత



**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రములో తెలంగాణ రాష్ట్ర పండుగ అయినటువంటి ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళలంతా భారీ ఎత్తున బతుకమ్మలను చేసి ఆటపాటలతో అలరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు ఎమ్మెల్యే పైన శేఖర్ రెడ్డి సతీమణి వనిత హాజరై మహిళలతో కలిసి ఆడి పాడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన మహిళలంతా తమతో ఎమ్మెల్యే భార్య బతుకమ్మ ఆట ఆడినందుకు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వారితో పాటుగా మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పడమటి మమతారెడ్డి, కెర్చిపల్లి సర్పంచ్ మద్దెల మంజుల బతుకమ్మ పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ లో ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు..

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** తెలంగాణ ప్రజల సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకయైన "బతుకమ్మ (ఎంగిలిపూల)పండుగ" ను భక్తి శ్రద్ధలతో జరుపుకోవడానికి సమాయత్త మవుతున్న నా అక్కా, చెల్లెల్లకు "బతుకమ్మ (ఎంగిలి పూలబతుకమ్మ) పండుగ శుభాకాంక్షలు తెలిసిన ఎల్బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా హస్తినపురం డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ నందు జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...ఈ బతుకమ్మ తల్లి ఆశీస్సులతో తెలంగాణ ఆడబిడ్డలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గత 5 సంవత్సరాలుగా నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ సాహెబ్ నగర్ గ్రామం నుండి గ్రామ వాస్తవ్యులు నీళ్ల రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి గారి అధ్యక్షతన శనివారం బిఆర్ఎస్ పార్టీలో 50 మంది యువకులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది.యువకులకు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలని వారిని కోరడమైనది. ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు గడ్డం మల్లేష్ గౌడ్ మరియు చేరిక అయిన వారిలో దండు సుధాకర్ యాదవ్, అశోక్ నాయుడు, లయన్ రాజు, సునీల్, రాఘవేందర్ రావు, జగన్, హరిబాబు యువ నాయకులు పార్టీలో చేరడం జరిగింది.



**శుభ తెలంగాణ :** ఘనంగా బతుకమ్మ వేడుకలు.
మండలంలోని సాయి రెడ్డి పల్లి గ్రామ ప్రజలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా మన ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చూపే పూల వేదిక బతుకమ్మ పండుగను సాధారంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతి ప్రతీకగా నృత్యాలు చేస్తూ ఆటపాటలతో సంతోషంగా తెలంగాణ సంస్కృతిని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో గ్రామ నడపరుచులందరూ పాల్గొన్నారు

# రాబోయే ఎన్నికల్లో మా పూర్తిస్థాయి మద్దతు ప్రభుత్వ విప్ గాంధీ కే

- ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీ ని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం
- ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తాంలి
- ముక్తకంఠంతో నినదించిన నాయకులు, కార్యకర్తలు
- రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ దే హైట్రిక్ విజయం .
- శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం
- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ

**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :** కూకట్పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులతో ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ , మాజీ కార్పొరేటర్ శ్రీ మాధవరం రంగరావు తో కలిసి పాల్గొని ప్రసంగించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పలు కాలనీలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మా పూర్తి స్థాయి మద్దతు ప్రభుత్వ విప్ గాంధీ కే ఉంటుంది అని ,వారికి అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం అని ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తాం అని ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. మేము అంతా ఐక్యం గా ఉండి బీఆర్ఎస్ పార్టీ విధివిధానాలకు కట్టుబడి ఉంటాం అని, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు కోసం కృషి చేస్తాం అని,నిత్యం అందుబాటులో ఉండి ,మాకు ఎల్లవేళలో అందుబాటులో ఉండి మాకు అన్ని విధాలుగా అండగా ఉంటారు అని, కూకట్పల్లి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని, అనేక అబివృద్ది కార్యక్రమాలు చేపట్టి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేవిధంగా కృషి చేశారని ,మంచి మనసున్న వ్యక్తి ఆరెకపూడి గాంధీ ని మళ్ళీ గెలిపించుకుంటాం అని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముక్తకంఠంతో తెలియచేసారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ నా పై చూపిన అభిమానం కు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు.

నా పై నమ్మకం ఉంచి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా మళ్ళీ నన్ను ప్రకటించిన శుభసందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని , ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ కు నా తరుపున మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని ప్రభుత్వ విప్ గాంధీ గారు తెలియచేసారు. నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యత తో రెట్టింపు ఉత్సహం తో పనిచేసి ముచ్చటగా మూడో సారి భారీ మెజారిటీ తో గెలిచి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామి గా నిలబెట్టడానికి నా వంతు శయాషెక్తుల కృషి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు.నా వెన్నంటి నిలిచిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పొరేటర్లకు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు , వార్డ్ మెంబర్లకు,ఏరియా కమిటీ ప్రతినిధులకు, ఉద్యమకారులకు, పాత్రికేయ మిత్రులకు, అభిమానులకు, శ్రేయభిలాషులకు , కాలనీల అసోసియేషన్ సభ్యులకు, కాలనీ వాసులకు నా హృదయపూర్వక ప్రత్యేక కృత్ఞతలు తెలియచేస్తున్నాను. మీ అందరి ఆశీస్సుల తో , మీ సహాయ సహకరాలతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారం తో 9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని,మీ అందరి ఆశీస్సులతో, సహకారంతో రాబోయే ఎన్నికల్లో అఖండ మెజారిటీ తో గెలిచి మీ అందరి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని మరింత అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేశారు ంధర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ , మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో 9 వేల కోట్ల రూపాయల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అభివృద్ధి చేశామని, ముఖ్య మంత్రి కెసిఆర్ బంగారు తెలంగాణ నిర్మాణము కోసం ఎంతో కృషి చేస్తున్నారని, మహిళ పక్షపాతి ,మైనార్టీ ల సంక్షేమానికి కృషి చేస్తున్న దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, అనేక సంక్షేమ పథకాల తో అలరిస్తున్నారు అని, అందులోభాగంగా కల్యాణ లక్ష్మి /షాదీ ముబారక్ షాదీ ముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లకు 1 ,00 ,116 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని , ఆసరా పింఛన్లు ,ఒంటరిమహిళా పింఛన్లు,కెసిఆర్ కిట్,కంటి వెలుగు ,రైతు బంధు ,రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ,,మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు వంటి అనేక గొప్పసంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ దేనని ప్రభుత్వ విప్ గాంధీ తెలియజేసారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు ,హైదరాబాద్ ను విశ్వనగరం గా తీర్చి దిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై ముఖ్య మంత్రి కెసిఆర్ గొప్ప ఆలోచనల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ రంగం , అతి పెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివాసిస్తున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో ముఖ్య మంత్రి కెసిఆర్ దూర దృష్టితో మరియు మంత్రి కేటీఆర్ ప్రణాళికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ ఆర్ డి పి ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగె విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యం తో ఎస్ ఆర్ డి పి ప్రాజెక్ట్ లో భాగంగా తొలి ఫలితం అయిన అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభించడం జరిగినది అని, ఎస్ ఆర్ డి పి లో 10 పనులకు గాను 9 పనులు పూర్తి అయినవి అని, మరొకటి పురోగతిలో ఉంది అని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ప్రత్యమ్నాయ రోడ్లు ,ఫ్లై ఓవర్లు ,అండర్ బ్రిడ్జిలు కొత్త ప్రతిపాదనల తో బ్రహ్మాండంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేయడం అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి ,మాకు చాలా గౌరవంగా ఉందని చెప్పడానికి చాల సంతోషిస్తున్నాను అని ,అదేవిధంగా బ్రహ్మాండంగా ఫ్లై ఓవర్లు ,అండర్ బ్రిడ్జిలు, కొత్త రోడ్లు వేయడం జరిగినది .చాల సంతోషంగా ఉంది అని , ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మంత్ర కేటీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు..

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్ద అంబర్పేట్ లో జాతీయ రహదారి దిగ్బంధం..

నిరుద్యోగుల పక్షాన బీఎస్పీ - ఆర్ఎస్పి..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ఇబ్రహింపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్ ఆధ్వర్యంలో, పోటీ పరీక్షల వరస లీకులు, వాయిదాలతో మనస్థాపానికి గురైన నిరుద్యోగి ప్రవళిక ఆత్మ హత్యకు నిరసనగా పెద్ద అంబర్పేట్ లో చెక్ పోస్ట్ కూడలి, హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిని దిగ్బంధం చేసి నిరసన తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నీళ్ళు, నిధులు, నియామకాల కోసం 12 వందల మంది నిరుద్యోగ విద్యార్థి అమరుల త్యాగఫలితంగా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఏ ఒక్క అంశం నెరవేరకపోగా పైగా ఉద్యోగాల కోసం నిరుద్యోగ విద్యార్థులు ఆత్మ హత్యలకు పాల్పడటం అనేది కేసీఆర్ పాలన విఫలం అయ్యింది అనేదానికి నిదర్శనం. విద్యార్థి నిరుద్యోగ అత్మ హత్యలకు ఈ కెసిఆర్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని, టి.ఎస్.పి.ఎస్.సి బోర్డ్ ను రద్దు చేసి ఛైర్మన్ జనార్దన్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చెయ్యాలి అని బీఎస్పీ పార్టీ డిమాండ్ చేస్తూ, మనం ఇప్పటికైనా మన పిల్లలకు, మన కుటుంబాలకు అండగా నిలిచి మన బహుజన బిడ్డల కోసం, నీరుధ్యోగుల కోసం, రైతులు , కౌలు రైతులు, కార్మికులు, కాంట్రాక్టు కార్మికుల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయము అని తెలిపారు.


## కరెంటు షార్ట్ సర్క్యూట్ తో ఫోటో స్టూడియోలో అగ్నిప్రమాదం....



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఫోటో స్టూడియోలో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది.
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో స్టూడియో యజమాని (రఘునందన్) పని నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో షార్ట్ సర్క్యూట్ వల్ల జగద్గిరిగుట్ట, శ్రీనివాస్ నగర్ లోని నవ్య ఫోటో స్టూడియోలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది.స్థానికులు నీళ్లతో మంటలను అదుపు చేశారు.ఈ ప్రమాదంలో ఫోటో స్టూడియోలోనే కంప్యూటర్లు(2), కెమెరాలు (2), ప్రింటర్లు(2), ఫ్లాష్ లైట్లు(2) జిరాక్స్ మిషన్,హార్డ్ డిస్కులు(2), భారీగా ఫర్నిచర్ కాలిపోయింది.ఈ ఘటనలో దాదాపు 10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగి ఉండొచ్చని అంచనా. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చలమల్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేద్దాం

- ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలి
- మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం
- మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి మునుగోడు గడ్డపైన కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం సుర్వి నరసింహ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రానున్న రోజుల్లో చలమల్ల కృష్ణారెడ్డి మున్సిపాలిటీలోని 20 వార్డులలో ప్రజా చైతన్య యాత్ర లో పాల్గొంటున్నారని దానికి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేశామని చెప్పారు. ఈ చైతన్య యాత్రను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసే కార్యకర్తలకు తప్పక గుర్తింపు ఉంటుందని గుర్తు చేశారు . ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు . గ్రూప్ రాజకీయాలు లేకుండా పార్టీ గెలుపు కోసం ఎలా పనిచేయాలో తెలిపారు. అలాగే పూర్తికాని వార్డు కమిటీల ఎన్నిక పూర్తి చేయడానికి తోడ్పడాలని కోరారు. బూత్ కమిటీలు త్వరలో వేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి పందుల రాజేష్ గౌడ్ ,ఉపాధ్యక్షులు పల్చం శ్రీను, ఎస్ కే యూసఫ్ ,బ్లాక్ ప్రధాన కార్యదర్శి కేతరాజు అచ్చయ్య, రాజీవ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం, ఊదరి నరసింహ, పెదగోని రమేష్ గౌడ్, వార్డు అధ్యక్షులు దొనకొండ కృష్ణ, సురేష్, నరేందర్, శ్రీకాంత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పై చేసిన ఆరోపణలను సరికాదు..

- సర్పంచ్ అండగా నిలిచిన గ్రామ ప్రజలు



**డోర్నకల్ శుభ తెలంగాణ :**
సీరోల్ మండలం చిలుకోయ్యపాడు గ్రామ సర్పంచ్ నాగంటి ఉపేంద్ర, పై బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను సరికాదు అని. శనివారం మీడియా సమావేశంలో వెల్లడించారు.
ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉడుగుల వెంకన్న మాట్లాడుతూ.. గ్రామ అబివృద్ధి కోసం సర్పంచ్ తన వంతు కృషి చేస్తున్నారు అని.. బిఆర్ఎస్ నాయకులు గ్రామంలో చేసిన పనులకు ఏమాత్రం నాణ్యతం లేదని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు చేసిన తప్పులకు కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నంలో సర్పంచి పై అనేక ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.. గ్రామ కార్యదర్శి యాకుబ్ షాష, ఆత్మహత్య ప్రయత్నం చేశారని వాస్తవాలు ప్రజలకు తెలుసు అని తెలిపారు.ఈ సమావేశంలో ఉప సర్పంచ్ బానోత్ బుజ్జి వెంకన్న, వార్డ్ నెంబర్లు మేకల వీరన్న, బోయిన రమ రాందాస్, బాలిన రవికుమార్, సునీత ఉప్పలయ్య, గుగులోత్ సోమన్న, మండితోక స్వరూప, గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రహదారి ప్రమాదాలను నివారించుటకు బారికెడ్లు బహుమానం

- బారికెడ్లు అందించిన యశోద హాస్పిటల్ యాజమాన్యం




**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**జాతీయ రహదారిపై ప్రమాదాలను నివారించుటకు యశోద హాస్పిటల్ యాజమాన్యం చౌటుప్పల్ సిఐ దేవేందర్, ట్రాఫిక్ సి ఐ రాచకొండ సైదులు ఆధ్వర్యంలో వాటిని అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ సిఐ దేవేందర్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు తమ వంతు సహాయంగా యశోద హాస్పిటల్ యాజమాన్యం భారీకెడ్లను అందించడం సంతోషదాయకమన్నారు. భారీకేడ్లు రహదారిపై జరిగే ప్రమాదాలను నివారించడంలో ఉపయోగ పడతాయని అన్నారు.

## విద్యుత్ మాయాజాలం అసలు కంటే కొసరే ఎక్కువ

**యర్రగొండపాలెం ఇంచార్జి శుభ తెలంగాణ :**
యర్రగొండపాలెం పట్టణంలో స్థానికంగా ఉంటూ చిరు వ్యాపారం నిర్వహించుకునే ఒక వ్యక్తి కి ఈనెల 10వ తేదీన వచ్చిన కరెంటు బిల్లును చూసి ఖంగుతిన్నాడు.. దాదాపు 84460 రూ.. వచ్చింది. ప్రతినెల తాను కరెంట్ బిల్లు చెల్లిస్తున్నప్పటికీ ఇంత మొత్తంలో రావడం చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశాడు.ఈ విషయమై విద్యుత్ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి? యర్రగొండపాలెం మండలంలో తెలిసి ఇదొక్కటే తెలియక ఇంకా ఎన్ని అధికంగా వచ్చిన కరెంటు బిల్లులు ఉన్నాయో వాళ్ళకే తెలియాలి? వచ్చిన కరెంటు బిల్లులను ఏ మేరకు తగ్గించి వినియోగదారుల పై భారం పడకుండా చూస్తున్నారో చెప్పవలసిన బాధ్యత వారి పై ఉంది... వాస్తవంగా విద్యుత్ బిల్లులు ప్రజలకు షాక్ కొడుతున్నాయి.పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారు అనడానికి .. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 7 రకాల చార్జీల పేరుతో ప్రజల కళ్ళుగప్పి కోట్ల రూపాయలును ప్రజల నెత్తిన మోపారని అని తెలియజేయడానికి ...

## వైభవంగా ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



**చౌటుప్పల్ శుభ తెలంగాణ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లింగోజిగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఫిరంగిపురం ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ పురస్కరించుకొని శనివారం అమ్మ వారి విగ్రహాన్ని సాయిబాబా దేవాలయం నుండి ముత్యాలమ్మ గుడి వరకు అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా గ్రామ ప్రజలు తీసుకెళ్లారు.అనంతరము గణపతి పూజ, పుణ్యావాచకం, రక్షాబంధనం, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, అమ్మవారి విగ్రహం కు జలాధివాసం పురోహితులు చేశారు .ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ బండమీది మల్లేశం, మాజీ సర్పంచ్ ఎర్రగోని నరసింహ, దివిస్ జిఎం పెండ్యాల సుధాకర్, శివ ప్రసాద్, అంకిరెడ్డి గూడెం సర్పంచ్ ముద్దం సుమిత్ర సత్తయ్య గౌడ్, వార్డ్ మెంబర్ బొమ్మని సాయిరాం గౌడ్, ఉదర నరసింహ, ఎర్రగోని లింగస్వామి, ఎర్రగోని సత్తయ్య ,మల్లేశం, శ్రీను, పిల్ల నరేష్, బోస్ శంకర్, దివిస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## 60 వేల ఆర్థిక సహాయం చేసిన ఝాన్సీ రెడ్డి



ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థికి 60 వేల ఆర్థిక సహాయం చేసిన ఝాన్సీ రెడ్డి

**శుభ తెలంగాణ :**రాయపర్తి అక్టోబర్ :మైలారం గ్రామానికి చెందిన శివరాత్రి బుచ్చయ్య యాకమ్మ దంపతులు కుమారుడు శివరాత్రి రాజు హైదరాబాద్ లో ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న సందర్భంగా, రెండవ సంవత్సరానికి అయ్యే ఖర్చు మొత్తం 60 వేల రూపాయల ను ఇస్తూ ఎంబిబిఎస్ పూర్తి అయ్యే వరకు ఖర్చు పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డీ ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి తండ్రులకు గ్రామానికి మంచి పేరు తెస్తూ సమాజం కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె అశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఉల్లెంగల యాదగిరి సరికొండ కృష్ణ రెడ్డీ, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గబ్బేట బాబు, నాయకులు ఉల్లెంగాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

- కాంగ్రెస్ కార్యకర్తలకు ట్రస్ట్ అండగా ఉంటుంది
- ట్రస్టు కార్యదర్శి ఎండి ఖయ్యూం



**చౌటుప్పల్ . శుభ తెలంగాణ :**రాజు ట్రస్ట్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో చౌటుప్పల్ లక్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నందగిరి భీమయ్య తండ్రి స్వర్గస్తులు కావడంతో వారి కుటుంబానికి 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ కార్యదర్శి ఎండి ఖయ్యూం, నల్ల నరసింహ చేతులమీదుగా శనివారం వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎండి ఖయ్యూం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ట్రస్ట్ ఎప్పుడు ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి పందుల రాజేష్ ,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కేతరాజు అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రవళికది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే: ఈతాప రాములు



**శుభ తెలంగాణ :** గ్రూప్ 2 అభ్యర్థిని ప్రవళిక ది ఆత్మహత్య కాదని ప్రభుత్వ హత్యేనని సీనియర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈతాప రాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల జీవితాలు ఆగమ్య గోచరంగా మారాయని దీనంతటికీ కారణం బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలేనని ఆయన విమర్శించారు. ఉద్యోగ నోటిఫికేషన్లు వేస్తూ పేపర్ లీకేజీ అంటూ విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ సాధన కోసం విద్యార్థులు కోచింగ్ సెంటర్ల వెంట తిరుగుతూ పరీక్షలు రాసే సమయానికి పేపర్ లీకేజీ అయ్యిందంటూ ప్రభుత్వాధికారులు ప్రకటించడం దారుణమైన సంఘటన అని, బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే నిధులు నియామకాలు వస్తాతాయని ఆశతో ఎదురుచూసిన విద్యార్థులకు నిరాశే మిగిలిందని ఆయన అన్నారు. ఆత్మహత్య చేసుకున్న ప్రతి విద్యార్థిది ప్రభుత్వ హత్యేనని ఆయన ప్రభుత్వ విధానాలను విమర్శించారు. ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూసి రాష్ట్రంలో విద్యార్థులు అలసిపోయారని, చదువుకున్న చదువుకు ఉద్యోగం దొరకక బ్రతికే దారి లేక విద్యార్థులు పిట్టల్లా రాలుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్టు విహరించడం సిగ్గుచేటని, నిరుద్యోగులంతా ఏకమై రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ కు సమాధి కట్టాలని ఆయన అన్నారు.

## టీఎస్పీఎస్సీ లో నూతన కమిటీని నియమించాలి

- గ్రూప్-2 రద్దుతో ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక కుటుంబానికి రూ.50లక్షలు ప్రకటించాలి
- బీఎస్పీ మండల అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**నిరుద్యోగుల జీవితాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని, టిఎస్పిఎస్సిని పూర్తిగా రద్దు చేసి నూతన కమిటీని ఎన్నుకోవాలని బీఎస్పీ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ ఆరోపించారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వరంగల్ కు చెందిన ప్రవళిక గ్రూప్-2 పరీక్ష కోసం 2సంవత్సరాల నుంచి హాస్టల్ లో ఉంటూ చదువుకుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్-2 రద్దు చేయడం వల్లే ఆత్మహత్యకు పాల్పడిందని ఆరోపించారు. ప్రవళిక కుటుంబ సభ్యులకు రూ.50లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీకి కారణమైన వారిని శిక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. టీఎస్పీఎస్సీ కమిటీని పూర్తిగా రద్దు చేసి, నూతన కమిటీని ఎన్నుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మున్సిపల్ అధ్యక్షుడు సుక్క లింగస్వామి, మండల ఉపాధ్యక్షుడు మాద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుకి సంఘీభావం నా బాధ్యత- మెట్రో ఈవెంట్లో గజ్జల యోగానంద్



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ, ఆయనకు మద్దతుగా మియాపూర్ నుండి నిర్వహించిన లెట్స్ మెట్రో కార్యక్రమంలో బిజెపి శేరిలింగంపల్లి నాయకులు గజ్జల యోగానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గజ్జల యోగానంద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టు బాధాకరం అని, కేవలం రాజకీయ కుట్రలో భాగంగా కక్ష పూరితంగా చంద్రబాబుని అరెస్టు చేశారని అయన తెలిపారు. హైదరాబాదు నగర కీలక అభివృధిలో చంద్రబాబు నాయుడు క్రియాశీలక పాత్ర పోషించారని, విజన్ 2020 లో భాగంగా ఎంతో అభివృధి చేసారని, చంద్రబాబు చేసిన అభివృద్ధిని బి ఆర్ ఎస్ పార్టీ తామే చేశామని ప్రగర్భాలు పలకడం సరికాదని, సుపరిపాలను రాజకీయాలకు అతీతంగా అభినందించాలని తెలిపారు. ఈ మెట్రో రైలులో చంద్రబాబు నాయుడు కి సంఘీభావం తెలపడం వ్యక్తిగతమని ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా కేవలం నగర అభివృద్ధిలో ఎవరి పాత్ర ఎంత ఉందని తెలియజేయడమే తన ఉద్దేశమని యోగానంద్ తెలిపారు. చంద్రబాబుకు న్యాయస్థానాల్లో తప్పకుండా న్యాయం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు న్యాయ వ్యవస్థపై పూర్తిగా నమ్మకం ఉందని చెప్పుకొచ్చారు.
ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు అభిమానులు, బీజేపీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## 99 వ రోజు గడపగడపకు బిజెపి రవన్న ప్రజా యాత్ర

- బి.ఆర్.ఎస్ నాయకుల మాయమాటలు నమ్మకండి
- రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 14 (న్యూస్ ఇండియా తెలుగు)
- ఏళ్ళ తరబడి చేయలేని పనులను .. గెలవగానే ప్రణాలికా బద్దంగా చేసి చూపిస్తాం
- అభివృద్ధి జరగాలన్న - మీ సమస్యలు తీరాలన్న బీజేపీని గెలిపించండి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



**శుభ తెలంగాణ :**గడపగడపకు బీజేపీ రవన్న ప్రజా యాత్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు లింగంపల్లి డివిజన్ పరిధిలోని సుదర్శన్ నగర్ కాలనీ ,భాగ్యలక్ష్మి నగర్ కాలనీ, ఆలిండ్ సొసైటీ లలో ప్రతి గడపకు వెళ్ళి కరపత్రాలను పంచుతూ ,బి ఆర్.ఎస్ పార్టీ అవినీతి అక్రమాలను తెలియజేస్తూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుదర్శన్ నగర్ కాలనీ ,భాగ్యలక్ష్మి నగర్ కాలనీ, ఆలిండ్ సొసైటీ లలో రోడ్లు, డ్రైనేజీ , పార్క్ మంజీర వాటర్ లైన్లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేసింది బిక్షపతి యాదవ్ మాత్రమేనన్నారు , ప్రధాన సమస్య వర్షం వచ్చిన ప్రతి సారి రోడ్లు మునిగిపోయే పరిస్తితి, పదేళ్లు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ నాయకులు పట్టించుకోలేదు , మీరందరూ భారతీయ జనతా పార్టీ కి ఓటు వేసి గెలిపించండి, గెలిచిన వెంటనే ప్రణాలికా బద్దంగా పని చేసి చూపిస్తానని హామీ ఇవ్వగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులు భారతీయ జనతా పార్టీ పై ఉండాలని కోరారు, అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారు, ఈ ఒక్కసారి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏల్లేష్ , అనిల్ కుమార్ యాదవ్, రమేష్, మురళీధర్, రామ్ మోహన్, ప్రవీణ్, దేవేందర్, రత్నయ్య, గండయ్య , వెంకటేష్, సురేష్, రాజు,శ్రీశైలం, నరసింహ , రాజు, గోపి, బాలాజీ, గణేష్, భరత్ , శివరాజ్, పద్మ ,విజయ లక్ష్మి , అరుణ, సుశీల, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి సీఎం KCR సభను అడ్డుకుంటాం

- యాదాద్రి జిల్లాకు ఐటీ పార్క్ ప్రభుత్వ కాలేజీలు కావాలి
- RRR బాధితులకు న్యాయం చేసిన తర్వాతనే సీఎం కేసీఆర్ జిల్లాలో అడుగు పెట్టాలి
- పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్



**వలిగొండ శుభ తెలంగాణ :**భువనగిరి ఎస్ వి హోటల్లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈనెల 16వ తారీఖున జిల్లాలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ కు సీఎం రాకను అడ్డుకుంటామని ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాలు తెలియజేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విసివేసిన %దీస్రా% పార్టీ బట్టు రామచంద్రయ్య, బీసీ సంఘం నాయకులు తుమ్మేటి మహేష్ సమావేశంని ఉద్దేశించి పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ వారు మాట్లాడుతూ జిల్లాలో సీఎం కేసీఆర్ అడుగు పెడితే అడ్డుకుంటాం 16 తారీకు చేపట్టే మీటింగ్ ఎస్సీ, ఎస్టీ బీసీ వ్యతిరేక మీటింగ్ జిల్లాలో ఎక్కడి సమస్యలు అక్కడనే ఉన్నాయి మల్ల ఏం చేద్దామని సీఎం వస్తున్నాడని ప్రశ్నించారు జిల్లాలో త్రిబుల్ ఆర్ బాధితులకు న్యాయం జరగలే జిల్లాకు ఐటి పార్కు లేదు జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ మెడికల్ ఫార్మసీ కాలేజీలు లేవు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు లేవు జిల్లా వాసులకు డబుల్ బెడ్ రూమ్లు ఇవ్వలేదు దళిత బంధు అందరికీ రాలే %ఎషె% బందు రాలే మైనార్టీ బందు దిక్కే లేదు నిరుద్యోగులను నిండా ముంచిండు ఇవన్నీ నెరవేర్చాకే భువనగిరిలో అడుగు పెట్టాలి లేకపోతే రాళ్ల దాడి చేస్తామని సభను తుక్కుతుక్కు చేస్తామని హెచ్చరించారు అభివృద్ధిలో యాదాద్రి జిల్లా శూన్యం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది జిల్లాకు ఒక గుడి కట్టిస్తే అభివృద్ధి అయినట్టా గుల్లే దేవుని బెట్టు లింగాన్ని మింగిర్రు బిఆర్ఎస్ నాయకులు ,, జిల్లా మంత్రి లోకల్ ఎమ్మెల్యేలు వేలకోట్లు మింగారు జిల్లా పేరు చెప్పుకొని, ఎస్టి %ర్% బిసి మైనార్టీ అగ్రవర్ణ పేదలంతా ఏకతాటి మీద నుండి ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి అన్నారు సీఎం ఎక్కడ నుంచి వచ్చిన గ్రామ గ్రామాన అడ్డుకుంటామన్నారు లిఈ సమావేశంలో కదారి అనిల్,పరమేశ్వర్, మూశా వెంకటేష్, బాలరాజ్, వీరయ్య, మల్లేష్,స్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## సాయి యాదాద్రి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు చేయూత



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**చౌటుప్పల్ పట్టణంలోని పేద కుటుంబానికి చెందిన బిచరాజు శ్రీనివాసరావు, ఏనుగు భూపాల్ రెడ్డి, ఉప్పునూతల రేణుకలకు చౌటుప్పల్ మండల కేంద్రంలోని పెద్ద కొండూరు గ్రామంలో ఉన్న సాయి యాదాద్రి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిత్యవసర సరుకులు ,25 కేజీల బియ్యం, వృద్ధునికి చేతి కర్ర ను వారికి అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సాయి యాదాద్రి వృద్ధాశ్రమ అధ్యక్షులు దెబ్బటి అశోక్ మాట్లాడుతూ సాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో పేదలకు అవసరమైన చేయుతను అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షులు ఢిల్లీ శంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు దాసోజు భిక్షమాచారి ,జిల్లా సభ్యులు మంచికంటి రమేష్ గుప్తా, సుక్క సుదర్శన్ ,న్యాయవాది తాడూరు పరమేష్, ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాల కరెస్పాండెంట్ సిలువేరు శ్రీనివాస్, పి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ విద్యార్థిని ప్రవల్లిక ఆత్మహత్య ముమ్మాటికి

# ప్రభుత్వ హత్యే.,

నిరుద్యోగులపై లాఠీచార్జీ హేయమైన చర్య.,

మృతురాలి కుటుంబానికి న్యాయం చేసి ప్రభుత్వం ఆదుకోవాలి

విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

వేముల నాగరాజుఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు



**వలిగొండ శుభ తెలంగాణ :**గ్రూపు-2 పరీక్ష వాయిదా పడిందని మనస్థాపానికి గురై హైదరాబాద్ అశోక్ నగర్ లో ప్రైవేట్ హస్టల్ లో ఆత్మహత్య చేసుకోని చనిపోయిన నిరుద్యోగ విద్యార్థినీ ప్రవల్లిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని ఈరోజు వలిగొండలో విలేకరులసమావేశంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో గత సంవత్సరం కాలంలో ఇది 8వ నిరుద్యోగుల ఆత్మహత్య సరైన ప్రణాళిక లేకుండా రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ వ్యవరిస్తుంది. పరీక్ష నిర్వహణలో లోపభూయిష్టంగా ఉంది, దానికి తోడు పారదర్శకంగా నిర్వహించకపోవడం లాంటివి జరిగుతుంటే మళ్ళీ సమయాన్ని పోడిగించడం అంటే ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కోచింగ్ సెంటర్లకు లక్షల రూపాయలు చెల్లించి, హస్టల్స్ లో వేలాది రుపాయాలు ఖర్చు చేస్తూ నిరుద్యోగులు చదువుకుంటున్నారు అని వారీ ఇబ్బందులు ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు, అధికారం కోసం ఇస్తున్న ప్రాధాన్యత కనీసం విద్యార్థి, నిరుద్యోగులకు భరోసా కల్పించడం లేదు, పోన్నాల ఇంటికెళ్లిన కెటిఆర్ ,విద్యార్థి మరణిస్తే కనీసం వారి కుటుంబానికి భరోసా ఇచ్చే సమయం లేదా అని ఎస్ఎఫ్ఐ ప్రశ్నిస్తుంది. మృతురాలి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. నిరుద్యోగుల పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. నిరుద్యోగులకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ నిలుస్తుందని అన్నారు ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మండల ఉపాధ్యక్షులు వేముల జ్యోతిబాస్,ఉదయ్,ఫర్దిన్ తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ నుండి బీజేపీ లో చేరికలు...

- బిజెపి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్...



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ డివిజన్ పరిధి, సాయిబాబా నగర్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ బిజెపి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధి కూన శ్రీశైలం గౌడ్ తోనే సాధ్యమని భావించి బీజేపీ లో చేరుతున్నట్లు తెలిపారు. బీజేపీ లో చేరిన వారిలో సాయిబాబా నగర్ కు చెందిన రాజు, బుల్లెట్ సాయి, లక్ష్మణ్, లోకేష్, రామ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ఇప్పటికీ ముందున్నాం: పిశాటి అంజిరెడ్డి

సామాజికవేత్త, పారిశ్రామికవేత్తగా పేరు ఉన్న పిసాటి అంజిరెడ్డి



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల%శీ% లోని జంగారెడ్డి పల్లి గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త అయినా పిసాటి అంజిరెడ్డి ఆయన తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మత్స్యాద్రి వేములకొండ ఆరూరు అనే పేరును మార్చాలని కొందరు నాయకులు మాట్లాడుతున్నారు. ఎమ్మెల్యే ఇకనైనా సరైన నిర్ణయం తీసుకొని అక్కడి ప్రజలకు అందరికీ నచ్చే విధంగా పేరును సరి చేయగలరని
చుట్టుపక్కల గ్రామ ప్రజలు శాంతియుతంగా కలిసికట్టుగా ఉండే విధంగా ఎమ్మెల్యే గారు అందరిని సమన్వయం పరచాలని ఎలాంటి అలజడలు జరగకుండా చూడాలని. మాట్లాడినారు.నేను గతంలో జంగారెడ్డి పల్లి గ్రామంలో సిసి కెమెరాలు సొంత నిధులతో ఏర్పాటు చేసి ఎమ్మెల్యే ని ఆహ్వానిస్తే ఆయన రాలేదు. ఎమ్మెల్యే నన్ను నిరుత్సాహపరిచారు.
నిజమైన ప్రజాసేవ చేసే వారికి ఎమ్మెల్యే సహకారము ప్రోత్సాహము ఉండదు. అని ఆవేదన వ్యక్తపరుస్తూ అయినా ప్రెస్ మీట్ లో మాట్లాడినారు.నేను గత 40 సంవత్సరాల నుండి ప్రజాసేవ చేస్తూ అనేక కార్యక్రమాలలో పాల్గొని ఎంతోమందికి పేద ప్రజలకు సొంత నిధులు డొనేట్ చేస్తూ వస్తున్నాను. కానీ కొంతమంది రాజకీయ నాయకులు డొనేట్ చేయకుండా ప్రజాసేవ చేయకుండా నన్ను కించపరుస్తూ నిరుత్సాహపరిచినారు. అని ఆవేదన తెలిపినారు.అప్టియా పత్రిక కి ఎడిటర్ కూడా పని చేశారు. తన సొంత ఫంక్షన్ హాల్ లో చాలామంది పేదలకు ఉచితంగా కార్యక్రమాలు చేసుకోవడానికి అనుమతిని ఇవ్వడం జరిగింది. స్వరూప్ నగర్ కాలనీకి అధ్యక్షులుగా కూడా ఆయన పని చేశారు.

## ఏ జే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# బతుకమ్మ సంబరాల వేడుకలు

పహిల్వాన్ పురంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామంలో.ఏజెఆర్. ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వారి కుమారులు మనీత్ రెడ్డి మనోజ్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో బతుకమ్మ సంబరాలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రేలారే గంగా హాజరై తమ ఆట పాట. కాలాబృందంతో బతుకమ్మ సంబరాలు ఆట పాటలతో డాన్సులతో అలరించినారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని ఆటపాటలతో బతుకమ్మ ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని మాట్లాడుతూ ఏ జే ఆర్ ఫౌండేషన్ ద్వారా ఎలిమినేటి జంగారెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని పేదవారికి ఎమర్జెన్సీ హాస్పిటల్ లో ఉన్న వారికి సహాయ సహకారాలు అందిస్తున్నారు వారి కుటుంబం సభ్యులు ఆయురారోగ్యాలతో భగవంతుని ఆశీస్సులతో ఇంకా సేవా కార్యక్రమాలు చేయాలని ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

# మాజీ ఎంపీటీసీ సక్రు కుటుంబాన్నికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

- మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహా

**శుభ తెలంగాణ :**మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని వెంకటాపూర్ మాజీ ఎంపీటీసీ సక్రు నాయక్ భార్య సునీత అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి మాజీ ఉప ముఖ్యమంత్రి, సిడబ్ల్యుసి సభ్యులు దామోదర్ రాజనరసింహ వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడారు ఆమె మృతి పట్ల ప్రగాడ సానుభూతి తెలియజేసారు. వారితో పాటు టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ సీనియర్ నాయకులు సుధాకర్ సర్, మల్లారెడ్డి, సత్యనారాయణ, కొట్టి నారాయణ , పాపయ్య, నాగయ్య ,చిన్న మల్లేశం,విద్యా సాగర్,కిషోర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్, యన్ యస్ యూ ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ రెడ్డి, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు సేవాలాల్ నాయకులు తుకారం గౌడ్, ఖలీల్ , శివ మల్లయ్య, వసీమ్, రాజేష్ గౌడ్ , సాయిబాబా, పట్నం రాజు సంగమేష్ , మరియు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ పై చేసిన ఆరోపణలను సరికాదు..

- సర్పంచ్ అండగా నిలిచిన గ్రామ ప్రజలు



**డోర్నకల్ శుభ తెలంగాణ :** సీరోల్ మండలం చిలుకోయ్యపాడు గ్రామ సర్పంచ్ నాగంటి ఉపేంద్ర, పై బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను సరికాదు అని.. మీడియా సమావేశంలో వెల్లడించారు శనివారం ఈ సందర్భంగా సర్పంచ్ నాగంటి ఉపేంద్ర, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉడుగుల వెంకన్న మాట్లాడుతూ.. గ్రామ అబివృద్ధి కోసం సర్పంచ్ తన వంతు కృషి చేస్తున్నారు అని... బిఆర్ఎస్ నాయకులు చేసిన పనులకు ఏమాత్రం నాణ్యతం లేదని ఆరోపించారు.బీఆర్ఎస్ నాయకులు, ఈడిసి కాపీ ఇవ్వలేదని కార్యదర్శి కి వేధించారని అన్నారు అది గ్రామస్తులు వార్డ్ నెంబర్లు ప్రజలు తీర్మానం చేసుకుని తర్వాత సర్పంచ్ ఇస్తారని అన్నారు. సర్పంచి పై అనేక ఆరోపణలు చేశారని.. గ్రామ కార్యదర్శి యాకుబ్ షాష, బీఆర్ఎస్ పార్టీ నాయకులవేధింపులకు ఆత్మహత్య ప్రయత్నం చేశారని వాస్తవాలు ప్రజలకు తెలుసు అని తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ బానోత్ బుజ్జి వెంకన్న, వార్డ్ నెంబర్లు మేకల వీరన్న, బోయిన రమ రాందాస్, బాలిన రవికుమార్, సునీత ఉప్పలయ్య, గుగులోత్ సోమన్న, మండితోక స్వరూప, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా పారుపల్లి గ్రామం-బీర్ల ఐలయ్య



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం పారుపల్లి గ్రామం నుండి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో పారుపల్లి గ్రామానికి చెందిన ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మరెడ్డి,మాజీ ఎంపీటీసీ రావుల బాలరాజు,మాజీ సర్పంచ్ వీరయ్య,పాల సంఘం ఛైర్మన్ కాలే నరసింహులు తో పాటు మండలంలోని అన్ని పార్టీల సీనియర్ నాయకులు తదితరులు,సుమారు 200మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా అలేరు అసెంబ్లీ ఎన్నికల్లో బీర్ల ఐలయ్య గారిని ఎమ్మెల్యే గా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.



**శుభ తెలంగాణ :**
ఘనంగా మారి సంస్థ అధినేత మురళి గారి జన్మదిన వేడుకలు పర్వతగిరి మండల కేంద్రంలో గల మారి సంస్థ క్షేత్ర కార్యాలయం నందు మారి సంస్థ వ్యవస్థాపకులు రామిశెట్టి మురళి గారి జన్మదిన సందర్భంగా క్షేత్ర సిబ్బంది కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ వేడుకలో భాగంగా బద్రు నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతులకు అవగాహన కలిగించడంలో మారి సంస్థ ముందంజలో ఉందని సంస్థ యొక్క విజయాలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, సుజాత ,శ్రీనివాస్, స్కైలాబ్ బాబు ,వేణు, మౌనిక, రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ..

- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్.

**శుభ తెలంగాణ :** రాబోయే ఎన్నికల దృశ్య మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో జిల్లా అంతర్ జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగా్రం సింగ్ జీ పాటిల్ గారు,ములుగు ఎస్పీ గౌస్ ఆలం గారు,, ములుగు ఏ.ఎస్పీ అశోక్ కుమార్,ఏటూరునగరం
ఏ.ఎస్పీ సంకీర్త్ సిరిశెట్టి,మహబూబాబాద్ అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డీఎస్పీ తీర్థాల సత్యనారాయణ, పాల్గొన్నారు.
ఈ సమావేశంలో ముఖ్యం గా అంతర్ జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు, వాహనాల రాకపోకలు గురించి మాట్లాడినారు.ఎన్నికల నేపథ్యంలో ములుగు, మహబూబాద్ జిల్లా సరిహద్దుల్లో మావోయిస్టుల నుంచి ఇలాంటి అవంచానియా సంఘటనలు జరుగకుండా పటిష్టమైన నిఘా మరియు పోలీస్ గస్తి ఏర్పాట్లపై చర్చించారు. అంతే 50వేల



రూపాయల కంటే ఎక్కువ మొత్తం లో నగదు రవాణా, మద్యం మరియి ఇతర మాదకద్రవ్యలు నియంత్రణ కోసం సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు నిర్వహణ పై, తనిఖీలు పై చర్చించారు.

# టేక్మాల్ బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కు సన్మానం

జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విక్రమ్ గౌడ్



**శుభ తెలంగాణ :**ఉమ్మడి మెదక్ జిల్లా టేక్మాల్ మండలం కూసంగి గ్రామానికి చెందిన పత్తి గారి విక్రమ్ గౌడ్ కు జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా రెండవసారి అవకాశం కల్పించిన ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కు టేక్మాల్ మండలం టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో పత్తి గారి విక్రమ్ గౌడ్ శాలువాతో సన్మానం చేశారు ఈ క్రమంలో విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ మా పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని నాయకులు అందరితో కలిసిమెలిసి నడుచుకుంటానని అన్నారు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కు రాహుల్ కిరణ్ కు హృదయ్ కిరణ్ గారికి టేక్మాల్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప గారికి కుసంగి మాజీ సర్పంచ్ మొగల్ రెడ్డి గారికి సీనియర్ నాయకులు నాకోటి భాస్కర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సన్మాన క్రమంలో సురేష్ రాజు లింగమయ్య మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఐటి ఉద్యోగులు నల్ల దుస్తులు ధరించి నిరసన..



**ఎల్బీనగర్ శుభ తెలంగాణ :**ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ శనివారం హైదరాబాద్ లో ఐటి ఉద్యోగులు నల్ల దుస్తులు ధరించి మెట్రో రైల్ లో మియాపూర్ నుండి ఎల్బీనగర్ వరకు ప్రయాణించి నిరసన తెలిపారు. ఎల్బినగర్ లో మెట్రొ స్టేషన్ వద్ద నిరసనకారులను పోలీసులు అరెస్ట్ చేసి హయత్ నగర్ , అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ హయత్ నగర్, అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ లకు వెళ్ళి అరెస్టు అయిన ఐటి ఉద్యోగులను పరామర్శించి పోలీస్ అదికారులతో మాట్లాడి విడుదల చేయించారు. ఈ సందర్బంలో వనస్థలిపురం డివిజన్ టిడిపి అద్యక్షులు వి. చంద్రశేఖర్ , పాలడుగు ప్రసాద్ , రవి తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా తోరూర్ మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బూరుగు సత్తయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్, తొర్రూరు జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి సభ్యుడు తమ్మెర వీరభద్రరావు, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొత్తూరు రమేష్, కొత్తూరు బ్రహ్మయ్య, తీగల సంజీవరెడ్డి, బూరుగు వెంకన్న గౌడ్, మార్క శ్రీనివాస్ గౌడ్ మరియు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**శుభ తెలంగాణ :**బిఆర్ఎస్ సీనియర్ యూత్ నాయకులు మంగళపల్లి నాగరాజు తల్లి మంగళపల్లి ఇద్దమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు ఉదయం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు తొర్రూరు మండల ఇంచార్జ్ గుడిపూడి మధుకర్ రావు,పాలకుర్తి నియోజకవర్గం సమాన్వయ కమిటీ సభ్యులు పొనుగోటి సోమేశ్వర్ రావు, పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ రావు,జిల్లా రైతు బంధు సమన్వాయ కమిటీ సభ్యులు రామసహాయం కిషోర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య, తొర్రూరు జడ్పీటీసీ మంగళపల్లి



శ్రీనివాస్,బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్ లు ఇద్దమ్మ పార్ధివాదేహానికి పూల వేసి నివాళులు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# జన్మదిన సందర్బంగా అల్పాహార ప్రసాదం భక్తులకు వితరణ



**శుభ తెలంగాణ :**జై శ్రీమన్నారాయణ ఓంనమో వేంకటేశాయ ఈ రోజు శ్రీ వేం కటేశ్వర దేవస్థానం తొర్రూర్ లో అంగ రంగ వైభవంగా "శాశ్వత శని వార అల్పా హార ప్రసాద కైంకర్య సేవా" కార్యక్రమం జరిగింది ఈ శని వార కైంకర్య కర్త తొర్రుర్ వాస్తవ్యులు రామగిరి భాస్కరా చారి (భారత్ ఇంజనీరింగ్ వర్క్స )జన్మదిన సందర్బంగా అల్పాహార ప్రసాదం భక్తులకు వితరణ చేశారు జన్మదిన సందర్భంగా భాస్కారా చారి గారికి స్వామి వారి శేష వస్త్రం తో ఘనంగా సత్క రించి,ఆలయ పక్షాన వారికి వారి కుటుంబానికి శుభాకాంక్షలు అంద జేయడం జరిగింది ఈ కార్యక్రమం లో దేవస్థాన కమిటీ సభ్యులు వికాస తరంగిని సభ్యులు భక్తులు విశేషంగా పాల్గొని స్వామీ వారి కృపకు పాత్రులు అయ్యారు
ఓం నమోవేంకటేశాయ జై శ్రీమన్నారాయణ

# ఏలుకుర్తి హవేలీ గ్రామంలో బొడ్డెమ్మ పండుగ వేడుకలు



**శుభ తెలంగాణ :**గీసుకొండ మండలం లోని ఎల్కుర్తి హవేలి గ్రామంలో బొడ్డెమ్మ వేడుకలు చివరి రోజు అయిన బొడ్డెమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఈ తొమ్మిది రోజులు ఆటపాటలతో ఆనంద ఉత్సవాలతో చిందులు వేస్తూ శుక్రవారం బస్టాండ్ సమీపంలోని చెరువులో బొడ్డెమ్మను నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పాల్గొన్నారు

# ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో ఎర్రబెల్లి దయాకర్ రావు

- పాలకుర్తి నియోజకవర్గం లో మహిళలతో బతుకమ్మ ఆడి పాడి కోలాటం వేసిన మంత్రి







**శుభ తెలంగాణ :**రాయపర్తి మండలం కొండూరు, కొలన్ పల్లి, పాలకుర్తి మండలం దర్దేపల్లి, దేవరుప్పుల మండలం లోని దేవరుప్పుల సహా పలు గ్రామాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బతుకమ్మ ఆడారు. కొన్ని చోట్ల కోలాటం ఆడారు మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతూ, నియోజకవర్గం లో కలియ తిరిగిన మంత్రి మహిళలు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళలు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# భారాస పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేయాలి

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ గారు.

**శుభ తెలంగాణ :**ఈరోజు మహబూబాబాద్ నియోజకవర్గంలో భారాస పార్టీ గెలుపు కొరకు మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని 01వ వార్డు ఈదులపూసపల్లి గ్రామంలో నిర్వహించిన బూత్ కమిటీ సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేసిన...
మహబూబాబాద్ శాసన సభ్యులు
బానోత్ శంకర్ నాయక్ గారు.
ఈ సమావేశంలో...
మున్సిపల్ చైర్మన్ డా. రామ్మోహన్ రెడ్డి గారు,
సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు గద్దె రవి, యూత్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, ఇంచార్జ సుధగాని మురళి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# సంబరంగా బతుకమ్మ సంబురాలు.. ఎంగిలిపూల బతుకమ్మతో షురూ!!

- చౌటుప్పల్ లో ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు
- కమనీయ దృశ్యం బతుకమ్మ
- ఓ కమనీయ పూల సంబరం బతుకమ్మ

**చౌటుప్పల్.శుభ తెలంగాణ** :.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేక బతుకమ్మ. ఆడపడుచులందరూ సంబరంగా జరుపుకునే వేడుక బతుకమ్మ ప్రకృతిని ఆరాధిస్తూ, అనుబంధాలను గుర్తు చేస్తూ సాగే పూల ఉత్సవం బతుకమ్మ. తెలంగాణకే ప్రత్యేకమై విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందిన బతుకమ్మ వేడుకలు



చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో వాడవాడలా శనివారం నుండి శోభా యమానంగా ఘనంగా ప్రారంభమయ్యాయి.

**తొమ్మిది రోజులపాటు బతుకమ్మ వేడుకలు**

బతుకమ్మ వేడుకలను తొమ్మిది రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా అత్యంత ఘనంగా జరుపుకుంటారు. బతుకమ్మ సంబరాలు పితృ అమావాస్య నాడు ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు సాగుతాయి. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ సంబరాలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజులపాటు మహిళలు ప్రకృతిలో దొరికే రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆడి పాడి, అత్యంత భక్తిశ్రద్ధలతో గౌరీదేవిని పూజించి అందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటారు.

**ఎంగిలిపూల బతుకమ్మతో స్వాగతం**

అశ్వయుజ అమావాస్య అయిన పితృ అమావాస్యనాడు ఎంగిలిపూల బతుకమ్మతో బతుకమ్మ పండుగ ప్రారంభమవుతుంది. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ నాడు మహిళలు చక్కగా ముస్తాబై గునుగు, తంగేడు, కట్ల, మొల్ల, సీత, జడలు, రుద్రాక్ష, మందార, పారిజాతం, కమలం, తామర ,గన్నేరు, బంతిపూలు వంటి రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా పాటలు పాడుతూ ఎంగిలిపూల బతుకమ్మతో బతుకమ్మకు స్వాగతం పలుకుతారు.

**తెలంగాణకే తలమానికంగా బతుకమ్మ**

తెలంగాణ గ్రామీణ జీవితాన్ని, జీవన విధానాన్ని ప్రతిబింబించేలా ఉండే జానపద గీతాలతో బతుకమ్మ పండుగను జరుపుకోవడం విశేషం. ఎంగిలిపూల బతుకమ్మగా మొదటి రోజు ఉదయం తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో బతకములను పేర్చి పూజిస్తారు. తొలిరోజు అమ్మవారికి నైవేద్యంగా నువ్వులు, బియ్యం పిండి నూకలు కలిపి ప్రసాదం తయారు చేస్తారు .ఇంట్లో ముందుగా బతకమని పూజిస్తారు.
ఆ పై సాయంత్రం వేళలో సమీపంలో ఉన్న దేవాలయాలలో మహిళలందరూ ఒక చోటికి చేరి బతుకమ్మలను ఒకచోట పేర్చి సమిష్టిగా గుమ్మిగుడి బతుకమ్మ వేడుకలను ఆడిపాడుతూ జరుపుకుంటారు. బతుకమ్మల తయారీ కోసం ఒక రోజు ముందుగానే పూలను సేకరించి అలా నిద్ర చేసిన పూలతో బతకమ్మను పేర్చుడం వలన ఎంగిలిపూల బతుకమ్మ అని పిలుస్తారని పెద్దలు చెప్తారు. కొన్ని ప్రాంతాలలో తిన్న తర్వాత బతకమని పేరుస్తారు కాబట్టి ఎంగిలిపూల బతుకమ్మ అని పేరు వచ్చినట్టుగా చెప్తుంటారు. ఏది ఏమైనా బతుకమ్మ ఓ కమనీయ పూల సంబరం.. తెలంగాణకే తలమానికమైన వైభవం.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com